THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

*(Part 1 – Questions and Answers)*

OFFICIAL REPORT.

---

*Twenty-sixth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

*Tuesday, the 15th December, 1959.*

The House met at Nine of the Clock.

*[ Mr. Speaker in the Chair ]*

**Oral Answers to Questions.**

### *Food Adulteration Cases.*

656—

*239 Q. *Sri S. Vemayya* [*Put by B. Sankarayya (Buchireddypalem - General)*] : Will hon. the Chief Minister be pleased to state :

the number of cases filed under Food Adulteration during 1957-58 and 1958-59 in the State?

*The Chief Minister (Sri N. Sanjeeva Reddy)* : The Prevention of Food Adulteration Act (Central Act, XXXVII 1954, is in force only in Andhra Region of the State and the proposal to extend it to the Telangana region is under consideration.

The number of cases filed under the Act during the years 1957-58 and 1958-59 is 2,570 and 2.300 respectively in respect of Andhra region. The Hyderabad Municipal Corporation are taking action against the adulteration of food stuffs under the Hyderabad Municipal Corporation Act, 1955. The number of cases filed by the Hyderabad

Municipal Corporation and the Secunderabad Municipal Corporation are as follows :—

| | | Hyderabad Municipal Corporation. | Secunderabad Municipal Corporation. |
|---|---|---|---|
| 1957-68 | ... | 353 | 35 |
| 1958-59 | ... | 136 | 15 |

*Sri J. T. Fernandez (Nominated Anglo-Indian)* : Will hon. the Chief Minister say what are the convictions in connection with these cases?

*Sri N. Sanjeeva Reddy* : The cases are in thousands and I am not expected to repeat all the thousands of cases. As I told the House, the number of cases filed during 1957-58 was 2,570 and during 1958-59 was 2,300. For the number of convictions the hon. Member may put a separate question but even that I am sure will involve too laborious a process.

శ్రీ ఎ. ఎరుకునాయుడు (సాలూరు-జనరల్) :- ఈ కేసులన్నీ 1st Class మేజిస్ట్రేటు కోర్టులో వుండటంవల్ల 3, 4 అర్బన్ ఏరియాలలో ఒక ప్రాంతానికి వెళ్ళినపుడు స్థానిక సంస్థలకు, పార్టీలకు ఇబ్బంది కల్గుతున్నది. కనుక ఆ అర్బన్ ఏరియాలలో Moving Courts పెట్టటానికి ప్రభుత్వ ప్రయత్నిస్తుందా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :- ఆ సంగతి నాకు తెలియదు.

### *Assistant Health and Malaria Officer at Nagarjunasagar Dam.*

657—

*288 Q. *Sri B. Srirama Murthy (Vijayanagaram)*: Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Assistant Health and Malaria Officer at Nagarjunasagar Dam has been drawing the salaries of (1) Anandam, Sweeper (who died in October, 1957), (2) Sudershan (Sweeper who left job in 1957) and (3) Penchalamma and Narsiah, Scavengers (who left the job in 1957) by fabricating their thumb impressions; and

(b) if so, the action taken against him?

*Sri N. Sanjeeva Reddy* : (a) and (b) The information is being collected, and will be placed on the Table of the House as soon as possible.

## *Co-operative Spinning Mills.*

658—

*452 Q. *Sri P. Gunnayya (Pathapatnam - Reserved)* : Will hon. the Chief Minister be pleased to state:

(a) the number of Co-operative Spinning Mills in the State;

(b) whether any scheme is under consideration of the Government to start additional mills during 1959;

(c) if so, when;

(d) the estimated expenditure in respect of each of them; and

(e) the Government's share in it?

*Sri N. Sanjeeva Reddy*: (a) One mill, at Guntakal, is in production. Co-operative Societies for three other mills at Chirala, Hyderabad and Uravakonda respectively have been registered.

(b) No.

(c) Does not arise.

(d) The estimated expenditure in respect of the three registered mills is as under :—

| | |
|---|---|
| Chirala ... ... ... | Rs. 32,46,000 |
| Netha Co-operative Spinning Mills at Hyderabad ... ... | Rs. 20,50,000 |
| Uravakonda ... ... ... | Rs. 32,76,000 |

(e) Rs. 5 lakhs in Andhra Co-operative Spinning Mills, Guntakal. Rs. 12.30 lakhs in Netha Co-operative Spinning Mills, Hyderabad.

The Government have not yet invested in the Chirala and Uravakonda Mills.

## *Dental Clinic to the Government Headquarters Hospital, Nellore.*

659—

*1262 Q. *Sri S. Vemayya*: Will hon. the Chief Minister be pleased to state:

(a) when the Dental Clinic was sanctioned to the Government Headquarters Hospital, Nellore; and

(b) whether a Dental Surgeon was posted to the Hospital and if not, the reasons therefor?

*Sri N. Sanjeeva Reddy*: (a) The upgraded Dental Clinic was sanctioned to the District Headquarters Hospital, Nellore, during 1958-59 in G.O.Ms. No. 1054 Health, dated 22-5-1958.

(b) No Dental Surgeon was posted to the Hospital due to shortage of qualified Assistant Surgeons. But there is an Honorary Part-time Dentist working in the Hospital.

*Patta lands possessed by the Nizam.*

660—

*191(A) Q. *Sri K. Ramachandra Reddy (Ramannapet)* Will the hon. Minister for Revenue be pleased to state:

(a) the extent of patta lands possessed by the Nizam in his name;

(b) the extent of the said land which is under cultivation;

(c) the extent of the fallow land therein;

(d) the revenue per annum being paid by the Nizam for the patta land held by him;

(e) whether he has to pay any arrears to this State; and

(f) if so, for which Faslis and how much?

*The Minister for Revenue (Sri K. V. Ranga Reddy):* (a) 17,364 acres 37 guntas of land are in the possession of the Nizam.

(b) 3,614 acres of land are under cultivation.

(c) 14,750 acres 37 guntas used as Kanch land.

(d) Rs 13,824-19 nP.

(e) Yes.

(f) The arrears recoverable from the Nizam from 1336 Fasli to 1368 Fasli amount to Rs. 1,25,460-92 nP.

(a) 17,364 ఎకరములు 37 గుంటల భూమి నిజాం స్వాధీనములో వున్నది.

(b) 3,614 ఎకరముల భూమి సాగుచేయబడుచున్నది.

(c) 14,750 ఎకరముల 37 కుంటల భూమి కంచె భూమిగా ఉపయోగ పడుచున్నది.

(d) రూ 13,621-19 న. పైసలు.

(e) అవును.

(f) 1336 ఫసలినుండి 1368 ఫసలివరకు నిజాంనుండి కిస్తు బకాయి వసూలు కావలసిన మొత్తము రూ 1,35,460-93 న. పైసలు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి :- నిజాంనుండి ఇంతవరకు ఏ కారణంవల్ల ఆ డబ్బు వసూలు చేయలేదో చెబుతారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- నిజాం ప్రభుత్వ కాలంలో అప్పటి ఉద్యోగస్తులకు చాల భూమి వుండటం వల్ల వారు లెక్కలుసరిగా చేయక వసూలు చేసుకోలేదు. ఇప్పుడు ఆ లెక్కలన్నీ సరిచేసి హైదరాబాద్ జిల్లాలో పూర్తి బకాయిలను వసూలు చేయటానికి ప్రత్యేకంగా ఒక డిప్యూటీ కలెక్టరును వేశారు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి :. 1 లక్ష పైచిలుకు మొత్తం వున్నప్పుడు వసూలుచేయకపోవటానికి కారణం వారు పెద్దవారనా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- ఇంకో కారణంకూడ వుంది. 18,000 ఎకరాల భూమిలో దాదాపు 16,000 ఎకరాలను ప్రభుత్వం తీసుకుంది. హైదరాబాదు చుట్టూ కంచెల రూపంలో ఈ భూమి వుంది. అచ్చట పెరిగే గడ్డి హైదరాబాదులోని పశువుల మేతకు ఉపయోగ పడుతోంది. నైజాం దానినిఅమ్మటానికి ప్రయత్నించినప్పుడు ప్రభుత్వం నిర్బంధపెట్టి, ఆ భూమి ప్రభుత్వానికి కావాలని చెప్పటం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- రిక్విజిషన్ యాక్టుక్రింద ఎక్వైర్ చేశారా ? లేక లీజ్ క్రింద తీసుకున్నారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- అమ్మకుండా నిర్బంధించారు అప్పుడు హైకోర్టులో రిట్టు వేయటం జరిగింది. హైకోర్టులో ఫైసలు అయిన తరువాత యిప్పుడది సుప్రీము కోర్టులో వుంది. అదికూడ ఒక కారణం, వసూలు చేయకపోవటానికి

శ్రీ బి. యల్లారెడ్డి (బుగ్గారం) - ఆ భూమి అమ్మకుండా నోటీసు యిచ్చామని మంత్రిగారు చెప్పారు. అయితే ఆ భూమి ఎవరి స్వాధీనములో వుంది ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- నైజాం స్వాధీనములో వుంది.

శ్రీ బి. యల్లారెడ్డి :- నైజాం స్వాధీనంలో వున్నప్పుడు పన్ను చెల్లించవలసిన బాధ్యత ఆయనమీద వుందికదా. మరి ఆయన దగ్గర వసూలుచేయకుండా వుండటానికి కారణమేమిటి ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- ఒక నైజాం దగ్గరనుండే కాదు. ఇంకా చాల మంది నుండి వసూలు చేయవలసి వుంది. అందుకోసమే ప్రత్యేకంగా ఒక డిప్యూటీ కలెక్టరును నియమించటం కూడ జరిగిందని యింతకు ముందే మనవి చేశాను. ఈ బకాయిలన్నీ పూర్వపు ప్రభుత్వపు కాలంలోనివే కాని ప్రస్తుతప్రభుత్వ కాలంలోనివి కావు. అప్పుడు లెక్కలు సరిగా లేవు కాబట్టి యిప్పుడు ఆ లెక్కలను

సరిచేసి వసూలు చేయటానికి ప్రయత్నిస్తుంటే కూడ కొన్ని ఆటంకాలు కలుగుతున్నాయి.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి(భోనగిరి):- ఆటంకాలు యెవరుకలిగిస్తున్నారో చెప్పగలరా ?

శ్రీ కె. వి రంగారెడ్డి:- ప్రతి గౌరవ సభ్యుడు మాదగ్గరకు వచ్చి వసూలు చేయవద్దని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :- వారు అడిగినప్రశ్న అదికాదండి, నైజాం యివ్వవలసిన బాకీ వసూలు చేయటంలో ఏమైన ఆటంకాలు వున్నాయా ? వుంటే అవి ఎవరి వల్ల కలిగినవి ? అని వారు అడుగుతున్నారు.

శ్రీ కె. వి. రంగారెడ్డి :- నేను జనరల్‌గా చెప్పానండి. నైజాం యివ్వవలసిన బకాయి ఒక ఎడ వుంటే యితరులు యివ్వవలసినది 18 కోట్లు వరకు వుంది. నైజాం నవాబు యివ్వవలసిన బకాయి వసూలు చేయటంలో ఆయనే ఆటంకాలు కలిగించాడు.

శ్రీ జి. యల్లమందారెడ్డి (కనిగిరి) :- సాధారణంగా రైతులు శిస్తు చెల్లించక పోతే డిమాండు నోటీసులు యివ్వటం జప్తులు చేయటం జరుగుతుంది కదా, మరి అటువంటి డిమాండు నోటీసు ఇష్యూచేశారా ? ప్రోపర్టీ ఎటాచ్ చేశారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- నైజాంకు నోటీసు యివ్వబడింది. అయినా ఏ క్షణం ఖచ్చితంగా యిమ్మంటే ఆ క్షణం ఖచ్చితంగా యివ్వగలడు.

శ్రీ జి. యల్లమందారెడ్డి :- అంటే యివ్వగల్గినవారిని అడగకుండా వుండే ఆచారం ఈ ప్రభుత్వానికి వుందా ?

మిస్టర్ స్పీకర్ :- ఈ గవర్నమెంటు వచ్చినప్పటినుండీ ఆ విషయం వాజ్యంలో వుంది ఇప్పుడది సుప్రీమ్ కోర్టువరకు పోయింది. అది తేలగానే వసూలు చేద్దామని మంత్రిగారు చెప్పారుగదా.

శ్రీ కె. వి. రంగారెడ్డి :- ఇంకో కారణం కూడా వుంది. ప్రభుత్వం తీసుకోదలుసుకున్న 16,000 ఎకరాల కోసం నాలుగు లక్షల రూపాయలను రిక్విజిషన్ ఆఫీసులో వుంచాము. సుప్రీమ్ కోర్టులో తీర్పు మనపక్షమే ఐతే యింకా తిరిగి మనమే యివ్వవలసి వస్తుంది.

శ్రీ జి. యల్లమందారెడ్డి :- ప్రస్తుతం వున్న ఈ చట్టం ప్రకారం దేనికదే వసూలుచేయాలిగాని ఒకదానికొకటి ముడిపెట్టటం అనే పద్ధతి వుందా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- అటువంటి అవకాశాలు ప్రతివారికి యిస్తున్నాము. ఈ విధంగా ఎడ్జెస్టు చేసుకోటానికి ప్రతివారికీ అవకాశాలు యిస్తున్నాము.

### *Abolition of certain Estates in Venkatapuram taluk.*

661—

*881 Q *Sri Md. Tahaseel (Bhadrachalam - General) :* Will the hon. Minister for Revenue be pleased to state:

whether the Government, have taken any decision as per the announcement made in the last Budget Session of the Assembly in respect of abolition of Nugur, Cherla, Abbaka and Maluguzari estates in Venkatapur taluk, East Godavari district?

*Sri K. V. Ranga Reddy*: The formulation of detailed proposals for the abolition of the Malguzari tenures is under the consideration of the Government.

మాల్ గుజారీ ఖూస్వామ్యవిధానం రద్దుచేయుటకై విపులమైన ప్రతిపాదన తయారుచేయుటను గురించి ప్రభుత్వమువారు పరిశీలన జరుపుతున్నారు.

శ్రీ మహమ్మద్ తహశీల్ :- నాలుగైదు సంవత్సరాలనుండి ప్రయత్నాలు చేస్తున్నామనే చెప్పటం జరుగుతోంది. ఎంతకాలంలో యీ పరిశీలన పూర్తి అవుతుంది?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- సాధ్యమైనంత త్వరలోనే పూర్తి అవుతుంది.

శ్రీ మహమ్మద్ తహశీల్ :- దీనిని రద్దుచేయాలని జమీందారులు కూడా కోరుతున్నారు. వారి తరఫున నుండి ఎటువంటి ఆటంకములు లేవుగనుక దీనిని వెంటనే రద్దుచేయటానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- సాధ్యమైనంత త్వరలోనే చేస్తామని చెప్పాను కదా.

### *Survey and Settlement Party to the Agency areas of East Gadavari district.*

662—

*882 Q. *Sri Md. Tahaseel*: Will the hon. Minister for Revenue be pleased to state:

when the Survey and Settlement Party will be sent to the Agency areas of East Godavari district?

*Sri K. V. Ranga Reddy*: The matter is under the consideration of the Government.

ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో గలదు.

శ్రీ మహమ్మద్ తహశీల్ :- పొలాలు సర్వే కాకపోవటం వల్ల అప్పులు దొరకటంలేదు. వరదలు వచ్చినప్పుడు లోన్స్ యిస్తామని ప్రభుత్వం ప్రకటించినా సర్వేకాలేదనే కారణంతో అప్పులు యివ్వకుండా ఆఫీసర్లు అనేక ఆటంకాలు

పెడుతున్నారు. కేటాయించిన డబ్బు కూడ లేప్స్ అయిపోతున్నది కనుక వెంటనే సర్వే చేయించడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- సాధ్యమైనంత వరకు చేస్తున్నారు. మాటలు మాట్లాడటానికి క్రియలు జరుపటానికి చాల తేడావుంది. మాటలు రెండు నిమిషాలలో మాట్లాడవచ్చు. కాని ఆ మాటలను అమలు జరపాలంటే రెండు సంవత్సరాలు పడుతుంది.

శ్రీ మహమ్మద్ తహశీల్ :- మాటల ప్రకారం జరపటం కష్టమని మంత్రిగారు చెప్పారు. మేము చెప్పకపోతే గ్రహిస్తారు; ఎలా జరుగుతుంది?

శ్రీ కె. వి రంగారెడ్డి:- గౌరవసభ్యులు చెప్పటం చాల సంతోషకరమైన విషయమే. వారు చెప్పకూడదని నేను అనటంలేదు. ఐనా చెప్పటం సులభమే గాని అమలులో వుంచటానికి కొంత ఆలస్యం అవుతుంది.

శ్రీ కె యల్. నరసింహారావు (ఎల్లందు జనరల్):- అమలుకు మాటలకు తేడా వుంటుందని మంత్రిగారు చెప్పారు. ఐతే వారి మాటలు అమలులోకి వస్తాయని అనుకోవచ్చా?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- దానికి కూడ టైము పడుతుంది.

### *Adi-Andhra F. L. C. Society, Antervedi Kaspa.*

663—

*1051 (A) Q. *Sri G. Nageswara Rao (Razole):* Will the hon. Minister for Revenue be pleased to state:

when the Government will issue pattas to the Adi-Andhra F.L.C. Society, Antervedi Kaspa, Razole taluk, East Godavari district, for 159 acres of waste land which was given on lease in 1942 under Grow More Food Scheme as the Society is paying taxes on the land from the beginning?

***Sri K. V. Ranga Reddy*:** The matter is under consideration of the subordinate officers who are competent to grant lands to Co-operative Societies.

### *Issue of Pattas for the Government Lands.*

664—

*1121 Q. *Sri P. Mahendranath (Nagarkarnool - Reserved)*: Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Government propose to enforce in Telangana (with some amendment) the G.O. Ms. No. 14, dated 8th November, 1954 of the erstwhile Hyderabad Government providing for the issue of patta for the Government lands to the landless; and

(b) if so, when the orders will be issued?

*Sri K. V. Ranga Reddy*: (a) The answer is in the affirmative.

(b) Orders have already been issued

(ఎ) అవును

(బి) ఇంతకు ముందే ఉత్తర్వులు జారీ చేయబడినవి

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఈ ఉత్తర్వు కాపీని సభ్యులకు అందచేస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- కోరినటయితే అందజేస్తాము. 26-8-59 నాడే యీ జి. ఓ. జారీచేయబడినది

శ్రీ డి. నరసయ్య (హుజూర్ నగర్). ఈ స్వభావము కలిగిన భూములు ప్రాజెక్టు ఏరియాలో వున్నాయి. వాటికి కూడా అన్వయింపచేస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- మీరు గస్తీ నిషాన్ 14 ను అమలు పెడతారా అని అడిగారు. గస్తీ నిషాన్ 14 లోనే ప్రాజెక్టు క్రింద వున్న భూములకు వర్తించదని వుంది. గస్తీనే అమలులో పెట్టాలని 26-8-59 న ఉత్తర్వు జారీచేయబడినది.

శ్రీ డి. నరసయ్య :- అది అప్లయికాదని మంత్రిగారు చెప్పారు. మరొక రకమైన విధానమును ఆలోచిస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- బెటర్‌మెంట్ లెవీ యివ్వవలసి వస్తుందని వర్తింపచేయలేదు.

శ్రీ జి. లచ్చన్న :- గవర్నమెంటు భూములను లేండ్‌లెస్‌కు యివ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. గవర్నమెంటు భూములన్నీ కోఆపరేటివ్ సంఘాలక్రింద పెట్టదలచుకొన్నారుకదా? ఆ భూములకు పట్టాలు ఇస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- సహకార సంఘాలకు ఉపయోగకరమైన భూములను మొట్టమొదట వారికే యివ్వమని చెప్పాము. అదికాక యింకా కొద్దికొద్దిగా వుంటే యిండివిడ్యువల్‌గా యివ్వమని చెప్పాము.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :- కోఆపరేటివ్ సొసైటీ క్రింద వున్న భూములకు పట్టాలు వేరువేరుగా యివ్వటం జరుగుతున్నదా?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- అట్లా యివ్వమని ప్రభుత్వం ఆర్డరులో ఎక్కడా లేదు. కాని వేరువేరుగా యిస్తేనే సేద్యం చేస్తాము కాని సహకార సంఘాలు పెట్టి సేద్యం చెయ్యమంటే చేయము అని కొందరు అంటున్నట్లుగా విన్నాను.

శ్రీ బి. ఎల్లారెడ్డి :- వేరువేరుగా పట్టాలు యిచ్చి వారందరిని కలిపి ఒక సహకార సంఘంగా చేస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా?

శ్రీ జి. యల్లమందారెడ్డి :- ఇష్టంలేనివారిని తీసివేసి, చేస్తామని చెప్పే వారికే వాటిని యివ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :- చేస్తామన్నవారికే యిస్తాము, కాని ఫైనాన్షియల్ అసిస్టెన్సు, కోఆపరేటివ్ మెథడ్‌పై మేము కలిసి చేస్తాము అని చెప్పేవారికి

పం . . ఆం - ని ంచం చేయు చే పరిస్థితులు లేవు. మేము సహకార పద్ధతులో చేస్తామని ఎవరైనా వంగా రాదో ముం కు వచ్చి మాకు ఈ రెండు సదుపాయాలు కావాలి అడిగితే priority and preference will be given to them బలవంతంగా చేయడం అనేది దీనిలో లేదు.

మిస్టర్ స్పీకర్ :- సహకార సంఘాలు పెద్ద లేక భూమి కొందరికి ఇచ్చి చేసుకోండి అని చెప్పటం ని వారు అడుగుతున్నారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :- అదే చెప్తున్నాను. Preference is given to the co-operative societies. సొసైటీ land ఇచ్చినప్పుడు అందులో సభ్యులుగా చేరి cultivate చేసుకోవాలి, లేకపోతే individual గా పట్టాలు తీసుకొని ఎవరికి వారు చేసుకోవాలి, దీనికి second preference ఇవ్వబడుతుంది. ఏ పద్ధతిని అనుసరిస్తారు అది individuals పైన ఆధారపడి ఉంటుంది. ఏదో individual liberty తీసివేస్తున్నామని గాని వారి హక్కులను తీసివేస్తున్నామనిగాని కాదు స్వేచ్ఛగా వారు ముందుకు వచ్చి ఇదిగో ఈ పద్ధతులలో మేము చేసుకొంటామని అంటే, ఆ పద్ధతులలోనే ప్రభుత్వం చేస్తుంది గాని, వారిని ఏమీ బలవంతము చేయదు.

## Dam for the Narsimhuni Tank.

665—

*260 Q. *Sri B. Subbarao (Burugupudi - Reserved)* :- Will the hon. Minister for Public Works be pleased to state:

(a) whether the Government are in receipt of any petition from the ryots of Rampayerrampalem, Rajahmundry taluk, East Godavari district, requesting for the construction of a Dam for the Narasimhuni Tank of P.W.D. at the mouth of the channel from the Burada Kaluva on condition that their contribution will be 45 per cent of the expenditure in the shape of labour and material;

(b) if so, the estimated expenditure therefor;

(c) the action taken by the Government therein; and

(d) the stage at which the matter stands?

*The Minister for Public Works (Sri J. V. Narasinga Rao)*: (a) Yes, Sir.

(b) The estimated expenditure is Rs. 1,13,600.

(c and d) The proposals are under examination.

శ్రీ బి. సుబ్బారావు :- అధ్యక్షా, అక్కడ dam నిర్మించని కారణంచేత ప్రతి సంవత్సరం 4, 5 వందల ఎకరాలలో పంట నష్టమై, రైతులు చాల విపరీతమైన నష్టానికి గురి అవుతున్నారు. 45 per cent contribution ఇవ్వడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు. అందువలన త్వరలోనే దానిని నిర్మించేందుకు తగిన చర్య తీసుకొంటారా ?

శ్రీ జె. వి. నరసింగరావు - Investigations పూర్తి అయినాయి. Estimates కూడ [illegible] దానిని Chief Engineer గారు చూస్తున్నారు వారు examine చేసిన తరువాత [illegible] report అందగానే సాధ్యమైనంత త్వరగా తీసుకుంటాము

*Thorrigedda Pumping Scheme.*

666—

*332 Q. *Sri B. Subba Rao*: Will the hon. Minister for Public Works be pleased to state:

(a) the number of villages to be benefited by the Thorrigedda Pumping Scheme in Rajahmundry taluk, East Godavari district; and

(b) whether the villages of Kolamuru, Gadala, Madhurupudi, Burugupudi are among the villages to be benefited?

*Sri J V. Narasinga Rao*: (a) 19 villages, Sir.

(b) Only the Burugupudi village will be benefited out of these.

శ్రీ బి. సుబ్బారావు :- అధ్యక్షా. తక్కిన మూడు గ్రామాలకు అనగా కోలమూరు, గాడాల, మధురుపూడి ఈ గ్రామాలలో కూడ ఈ స్కీము అమలు జరిగేటట్లు చేస్తారా? ఇవి చాల దగ్గరగా ఉన్నవి, దానికి పెద్ద technical objections ఏమీ ఉండదు. కనుక వీటనికూడ అందులో include చేసి, వాటికి కూడా ఫలితం కలిగేటట్లు చేస్తారా?

శ్రీ జె. వి. నరసింగరావు .. అది ఎంతవరకు సాధ్యమో technical advice తీసుకొనిన తరువాతనే చెప్పగలను.

శ్రీ జి. లచ్చన్న .- ఈ స్కీము అప్పుడే అమలులోకి వచ్చిందా, లేకపోతే ఎప్పటినుండి వస్తుందో తెలుపుతారా?

శ్రీ జె వి నరసింగరావు - కార్యక్రమం మాత్రం జరుగుతూంది. కొంత foreign exchange లభించగానే సాధ్యమైనంత త్వరగానే పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తాము.

*Electrical Schemes in Penukonda Constituency.*

667—

*592 Q. *Sri A. Chitambara Reddy (Penukonda):* Will the hon. Minister for Public Works be pleased to state:

(a) the number of electrical schemes investigated in Penukonda Constituency in Anantapur district;

(b) the number of schemes pending for sanction; and

(c) the number of schemes that have been sanctioned and executed respectively so far?

*Sri J. V. Narasinga Rao :* (a), (b) and (c): Four schemes for supply of electricity to the villages in the Penukonda Constituency have been investigated, out of which three schemes have been sanctioned and awaiting execution and the sanction of another scheme is under the consideration of State Electricity Board.

### *Damage to Bridges on the Highways Road from Venkatapuram to Bhadrachallam.*

668—

*846 Q. *Sri Md. Tahaseel*: Will the hon. Minister for Public Works be pleased to state:

when the damage occurred to the Bridges on the Highways Road from Venkatapuram to Bhadrachalam at the following positions respectively and when they are proposed to be reconstructed?

(i) at 37/2 to 3 furlongs,

(ii) at 57/0 to 1 furlong,

(iii) at 36/5 to 6 furlongs,

(iv) at 19/6 to 7 furlongs.

*Sri J. V. Narasinga Rao* : The bridges referred to, are apparently culverts. They are at the following positions on the road from Venkatapuram to Bhadrachallam:

(i) Mile 39/3 furlongs.

(ii) Mile 57/0 to 1 furlong.

(iii) Mile 36/7.

(iv) Mile 19/6 to 7 furlongs.

The culverts at mile 39/3, mile 36/7 and mile 19/7 were damaged when there were heavy rains and floods in the year 1954. The culvert at mile 57/1 was damaged in the year 1958. The construction of almost all culverts has been completed excepting the culvert at mile 57/1 of the road which will be completed before the end of this financial year.

### *Electricity to Indupur village in Kovur taluk.*

669—

*986 Q. *Sri B. Sankarayya:* Will the hon. Minister for Public Works be pleased to state:

(a) when the Indupoor Electricity Extension Scheme in Kovur taluk, Nellore district has been approved; and

(b) if so, when it will be implemented?

***Sri J. V. Narasinga Rao:*** (a) A scheme has been sanctioned by the Chief Engineer, State Electricity Board, at an estimated cost of Rs. 41,950 for supply of power to Indupoor village.

(b) It will be taken up for execution as soon as funds become available.

శ్రీ బి. శంకరయ్య :- ఇప్పుడు వచ్చే బడ్జెట్‌లోనే ఇది వేసేదానికి చూస్తారా.

శ్రీ జె. వి. నరసింగరావు :- ఈ **financial year** లో సాధ్యం కాదు. **Next financial year** లో ప్రయత్నం చేస్తాము.

## *Singapeta Electricity Extension Scheme.*

670—

*987 Q. ***Sri B. Sankarayya***: Will the hon Minister for Public Works be pleased to state:

(a) whether the Singapeta Electricity Extension Scheme, Kovur taluk, Nellore district, has been approved; and

(b) if so, the steps taken so far for the implementation of the scheme?

***Sri J. V. Narasinga Rao***: (a) The scheme has been sanctioned by the State Electricity Board.

(b) It will be taken up for execution when funds are available.

శ్రీ బి. శంకరయ్య :- ఇదికూడ వచ్చే **financial year** లో చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :- ఇది చిన్న **scheme** గనుక తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

## *Rajahmundry Ferry Service.*

671—

*1172 Q. ***Sri G. Nageswara Rao*** [***(Put by Sri Md. Tahseel)***] Will the hon. Minister for Public Works be pleased to state:

(a) whether the petition, dated 10th January, 1959 from Sri Ganji Nageswara Rao, M.L.A., was received by the Minister for Highways about the publication of rates and

timings of the Rajahmundry Ferry Service under the Canals and Public Ferries Act, 1890; and

(b) if so, the action taken thereon?

*Sri J. V. Narasinga Rao* : (a) No, Sir.

(b) Does not arise.

*Sri V. Visweswara Rao*: Sir, I am not putting question No. 672.

### *Voters' List in Nellore Municipality.*

673—

*1571 Q. *Sri G. Yallamanda Reddy* : Will the hon. Minister for Local Administration and Labour be pleased to state:

(a) whether the voters' list as amended by the Commissioner of the Municipality in April, 1959 was published for recording objections before 14th June, 1959, in Nellore Municipality; and

(b) if not, the reasons for the same?

*Sri D. Sanjivayya*: (a) The answer is in the negative.
(b) Does not arise.

(శ్రీ) జి. యల్లమందా రెడ్డి :- నెల్లూరు పురపాలక సంఘం క్రింద ఉన్నటు వంటి వోటర్ల లిస్టులో అనేకమంది ఓట్లు లేకుండా, ఒక్కొక్క ఇంటిలోనే 200 300 ఓట్లు ఉన్నటువంటి విషయం ప్రభుత్వానికి తెలుసునా ?

(శ్రీ) డి. సంజీవయ్య :- తెలియదు.

(శ్రీ) జి. యల్లమందా రెడ్డి :- 7, 8 చదరపు గజాలు గల ఒకే యింటిలోనే అనేక రకాలైన వర్ణస్థులు, రెడ్లు, క్రైస్తవులు మొదలగు వారు అందరు, 250 మంది వోటర్లు ఉన్నటువంటి విషయం ప్రభుత్వ దృష్టికేమైనా వచ్చిందా ?

(శ్రీ) డి. సంజీవయ్య :- రాలేదు.

(శ్రీ) బి. యల్లా రెడ్డి :- Information రాలేదు అంటున్నారు. ఇప్పుడైనా విచారణ చేయించి కనుక్కుంటారా?

(శ్రీ) డి. సంజీవయ్య :- కనుక్కుంటాము.

(శ్రీ) జి. యల్లమందా రెడ్డి:- చాలామంది 2, 3 రోజుల క్రితమే పంచాయతీ బోర్డులో వోటుచేసి, మరల మునిసిపాలిటీలోకి వచ్చి వోటుచేశారు. కాబట్టి మొత్తము నెల్లూరు టౌనులో వోటర్ల విషయంలో జరిగినటువంటి fraud గురించి ప్రభుత్వము enquiry చేయిస్తారా ?

(శ్రీ) డి. సంజీవయ్య :- Fraud ఉంటే, enquiry చేయిస్తాము.

(శ్రీ) జి. యల్లమందా రెడ్డి :- చెప్పాను కదండీ, ఒక యింటిలోనే 250 మంది వోటర్లు ఉన్న విషయము. 2, 3 రోజుల క్రితమే పంచాయితీ బోర్డులో

వోటుచేసి మరల మునిసిపాలిటీలోకివచ్చి అక్కడకూడా వోటుచేశారు. అల్లూరు, సింగరాయపేట మొదలైన పంచాయితీలలో 50, 60 మంది వోటుచేసి, మరల నెల్లూరు టౌనులో వోటుచేశారు. అటువంటి ఘటనలు ఎన్నోచెపుతాను. వారము రోజులు time ఇస్తే ఆ రెండు లిస్టులు కూడా దాఖలు చేయగలను. కాబట్టి ఆ విషయమై ప్రభుత్వము enquiry చేస్తుందా ?

శ్రీ డి. సంజీవయ్య :- అట్లా అవి దాఖలు చేస్తే, enquiry చేసి, అది నిజమా కాదా అని తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తాము. కాని ఆబాధ్యత కూడా గౌరవసభ్యులు తీసుకోవాలి. ఏదో అది వ్రాసి యిచ్చినంత మాత్రాన కాదు. అది prove చేయిస్తాముఅనే బాధ్యతకూడా గౌరవసభ్యులు తీసుకొన్నట్లయితేenquiry చేయిస్తాము, తప్పుఉంటే శిక్షిస్తాము.

శ్రీ షేక్ మౌలాసాహెబ్ (ఉదయగిరి) :- అధ్యక్షా, ఇదివరకు Revising Authority members అని ఆ గ్రామములో ఉండేవాళ్లే ఈ వోటర్ల జాబితాను తయారుచేస్తూ వచ్చారు. ఆవిధంగా చేయడంవలన, ఎటువంటి అవక తవకలు జరగడంలేదు. కనుక ఇప్పుడుకూడా ప్రభుత్వము ఈ వోటర్ల జాబితాను ఆ Revising authority members ద్వారానే తయారు చేయిస్తే బాగుంటుంది. కాబట్టి ప్రభుత్వము దానికి పూనుకొంటుందా ?

*Mr. Speaker* :- That is a general question. I am not going to allow it.

శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి (పాలకొల్లు-జనరల్) :- అధ్యక్షా, మునిసిపాలిటీలలో ఉన్నవారిని మాత్రమే కాకుండా, ప్రక్కన villages లో ఉన్న వారిని కూడా ఈ Voter's list లో చేరుస్తున్నట్లు తెలుస్తున్నది. అలా కాకుండా villages లో ఉండేవారిని villages లోనే, మునిసిపాలిటిలో ఉన్నవారు మునిసిపాలిటిలోనే ఉండేటట్లుగా, వోటర్ల లిస్టులో వారినివీరిని కలవకుండా, గ్రామాల లోని వారు మునిసిపాలిటిలోకి రాకుండా ఉండేదానికి ప్రభుత్వము ఏమైన action తీసుకొంటుందా ?

శ్రీ డి. సంజీవయ్య :- ఏమి action తీసుకోవాలో తెలియడం లేదు, ఎవరైనా అటువంటివి ప్రభుత్వముదృష్టికి తెస్తే, దానిపైన చర్యతీసుకోవడంతప్ప.

## *Fertilisers.*

674—

*285 Q. *Sri S. Vemayya* [*Put by Sri B. Sankharayya*]: Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) the quantity of fertilisers required by the State;

(b) the quantity now available for supply; and

(c) whether there are any proposals with the Government to get adequate supply of fertilisers?

*The Minister for Agriculture (Sri P. Thimma Reddy):* (a) The total requirements of Nitrogenous fertilizers, viz.,

Ammonium Sulphate, Urea Ammonium Sulphate, Nitrate and Calcium Ammonium Nitrate for 1959-60 are 2,03,350 tons.

(b) 87,149 tons.

(c) The Government of India are always requested to supply the entire requirements.

శ్రీ బి. శంకరయ్య :- మనము ఎక్కువ పంటలు పండించాలంటే, ఈ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వముయొక్క అనుమతి తీసుకొని ఇతరదేశాలనుంచి కూడ fertilizers తెప్పించడానికి అవకాశం లేదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి - Government of India వారు ఇతర దేశాలనుంచి కూడ వీలైనంత తెప్పిస్తున్నారు.

శ్రీ బి. రామా రెడ్డి (మైదుకూరు) :- District Marketing Societies ను Agents గా జిల్లాలకు తీసుకొని ammonium sulphate ద్వారా supply చేస్తున్నారు. కాని వారు దానిని సరియైన పంపకం చేయడానికి మాకేమి అధికారాలు లేవు, అది వేరే ఇంకొకరి చేతిలో ఉన్నదని బాధపడడం వల్ల ఉన్న కొద్దికూడా సక్రమంగా పంపకం జరగడంలేదు. కాబట్టి ఆ వున్న కొద్ది అయినా రైతులకు సరిగా అందేటట్లు ఏదైనా ఒక పథకము తయారుచేసే దానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఆ పథకం ఆలోచనలో ఉన్నది. ఇదివరకు బోర్డు మెంబరు M. T. రాజుగారు, డైరెక్టరు విశ్వనాథరెడ్డిగారు విచారణ చేసి ఒక report యిచ్చారు. దానితోపాటు, ఇప్పుడు ఈ సమితులన్నీ ఆచరణలోకి వచ్చాయి కాబట్టి ఈ సమితుల ద్వారా పంపకము చేయిస్తే బాగుంటుందనే యోచన కూడా ఉన్నది. త్వరగలోనే ఏదో ఒక నిర్ణయం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. శంకరయ్య :- ఇప్పుడు మా జిల్లాలో వీటి distribute చేసే విషయంలో whole sale గా retail గా రెండూ ఒకరే అమ్ముతున్నందువల్ల ఒకరికే పంటలు, వందలు ఎక్కువగా రావడం, ఇంకొకరికి ఏమీ రాకపోవడం జరుగుతుంది. అందువల్ల whole sale గా ఇచ్చేటటువంటి Marketing Federations కు retail గా ఇచ్చేందుకు అవకాశంలేకుండా, చిన్న సొసైటీలకు retail గా ఇచ్చేందుకు ప్రభుత్వం అవకాశం కలుగజేస్తుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ప్రభుత్వము యోచనలో చాలా ఉన్నాయి, గౌరవ సభ్యుల ఆలోచనలో ఇంకా ఏమైనా ఉంటే, అవికూడా పంపిస్తే అన్నీ యోచన చేస్తాము.

శ్రీ బి. శంకరయ్య :- మా జిల్లా Planning Committee అటువంటి సూచనలు పరిక్షుత్వానికి పంపించింది. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- నాకు పంపితే, నేను తప్పకుండా చూస్తాను.

*Ammonium Sulphate to the Private Companies.*

675—

*320 Q. *Sri V. Visweswara Rao (Mylawaram)* Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether the Government allotted Ammonium Sulphate to the Private Companies for mixtures;

(b) if so, what are they;

(c) whether these mixtures were analysed at any stage and at any time;

(d) whether the Government received any complaints that these private companies are selling the ammonium sulphate in the black market; and

(e) whether all these companies have got the necessary machinery to develop the mixtures?

*Sri P. Thimma Reddy* : (a) Yes, Sir.

(b) It is presumed that the hon. Member desires to know the quantities allotted during the 1st half of the current year. A statement showing the quantities of ammonium sulphate allotted to the various firms for the period 1-4-1959 to 30-9-1959 is placed on the Table of the House.

(c) According to the instructions laid down, samples of mixtures are taken at frequent intervals and analysed.

(d) Yes, Sir.

(e) All the firms have not got the necessary machinery. Some firms prepare mixtures by manual labour.

## STATEMENT SHOWING THE QUANTITIES OF AMMONIUM SULPHATE ALLOTTED AND INDENTED TO MANURE MIXING FIRMS FOR THE PERIOD 1-4-1959 TO 30-9-1959.

(Vide answer to the L. A. Question No. 320 (Starred) by Sri V. Visweswara Rao).

| Sl. No. | Name of manure mixing Firm. | Quantities allotted and indented, April to Sept, 1959. Ammonium Sulphate. (in tons) |
|---|---|---|
| 1 | 2 | 3 |
| | **ANDHRA REGION.** | |
| | **East Godavari District:** | |
| 1. | M/s. Arrow Brand Manurial Mixtures Co., Samalkot ... ... ... ... | 84 |
| 2. | M/s. Eastern Trades and Industrial Corporation, Samalkot ... ... ... | 42 |
| 3. | M/s. Jupiter Manure and Bone Mills Ltd., Kakinada ... ... ... ... | 126 |
| 4. | M/s. Boda Satyanarayana Murty, Kakinada | 63 |
| 5. | M/s. Bhaskara Fertilizer Co., Tapeswaram | 42 |
| | **West Godavari District:** | |
| 6. | M/s. Raju and Co., Bhimavaram ... | 42 |
| 7. | M/s. Jayalakshmi Fertilizers, Tanuku ... | 441 |
| 8. | M/s. The Gopal Manure and Bone Mills Ltd., Pentapadu ... ... ... | 42 |
| 9. | M/s. The Fertilizers and Industrial Corporation, Nidadavole ... ... ... | 21 |
| | **Krishna District:** | |
| 10. | M/s. Shaw Wallace & Co., Vijayawada ... | 651 |
| 11. | M/s. Rallis India Ltd., Vijayawada ... | 231 |
| 12. | M/s. Mysore Fertilizer Co., Vijayawada ... | 462 |
| 13. | M/s. Hindustan Fertilizers and Bone Mills Ltd., Vijayawada ... ... ... | 63 |

| Sl. No. | Name of manure mixing Firm. | Quantities allotted and indented, April to Sept., 1959. Ammonium Sulphate. (in tons) |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 14. | M/s. Pioneer Fertilizer Co., Vijayawada .. | 126 |
| 15. | M/s. Hyderabad Manures, Vijayawada . | 84 |
| **Guntur District:** | | |
| 16. | M/s. Parry and Company, Guntur .. | 865 |
| 17. | M/s. Scientific Fertilizer Co., Guntur ... | 231 |
| 18. | M/s. Hind Agricultural Corporation, Guntur ... ... ... ... | 84 |
| 19. | M/s. Venkateswara Fertilizers Co., Tenali | 42 |
| 20. | M/s. Victory Fertilizers, Bapatla .. | 32 |
| 21. | M/s. Sanjeevi Fertilizers Co., Tenali ... | 42 |
| 22. | M/s. Namburi Pitchiah Choudary, Bapatla | 42 |
| 23. | M/s. Andhra Agricultural Industries Ltd., Ongole ... ... ... ... | 21 |
| 24. | M/s. Bharat Manures Development Co., Chirala ... ... ... ... | 42 |
| 25. | M/s. Andhra Manure Works, Chilakauripet | 21 |
| 26. | M/s. Nagarjuna Manure Works, Mangalagiri ... ... ... ... | 84 |
| 27. | M/s. P. Gopalakrishna Murthy, Bapatla ... | 21 |
| 28. | M/s. Potini Venkaiah & Co., Karamchedu | 42 |
| 29. | M/s. Asoka Fertilizers, Tenali ... ... | 21 |
| 30. | M/s. B. Venkata Reddi & Co., Tenali ... | 21 |
| 31. | M/s. The Sun Fertilizers Co., Tenali ... | 21 |
| 32. | M/s. Sri Krishna Fertilizers Co., Tenali ... | 21 |
| **Nellore District:** | | |
| 33. | M/s. Andhra Bone Meal Fertilizers & Glue Manufacturers, Nellore ... ... | 42 |

| Sl. No. | Name of manure mixing Firm. | Quantities allotted and indented, April to Sept, 1959. Ammonium Sulphate (in tons) |
|---|---|---|
| 1 | 2 | 3 |
| **Cuddapah District:** | | |
| 34. | M/s. S. P. Subba Reddi Bros., Proddatur | 63 |
| 35. | M/s B. P. Gurivi Reddi & Co., Proddatur | 42 |
| **Kurnool District:** | | |
| 36. | M/s. Andhra Fertilizers Co., Nandyal ... | 21 |
| | TELANGANA REGION. | |
| 37. | M/s. Hyderabad Chemicals and Fertilizers Ltd., Secunderabad .. . .. | 4,678—14 |
| 38. | M/s. The Surajmal and Co., Nizamabad . | 102—18 |
| 39. | M/s. E. Durga Fertilizers Co., Nizamabad | 41—6 |
| 40. | M/s. Swadeshi Fertilizers, Nizamabad .. | 61—12 |
| 41. | M/s. Abdul Sattar Abdul Gani, Nizamabad | 20—6 |
| 42. | M/s. Satyanarayana Srinivas Bung, Nizamabad .. .. .. .. | 20—6 |
| 43. | M/s. Balakishna Gopikishan, Nizamabad | 20—6 |
| | Total ... | 9,296—8 |

శ్రీ వి. విశ్వేశ్వరరావు :- ఈ ప్రశ్నలో (d) కి సమాధానంగా ,yes' అని చెప్పినారు, ఆ complaints మీద ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- అందరూ బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని లేదు. కొంతమంది మీద complaints వస్తే చర్య తీసుకొంటున్నాము. కొందరికి సప్లై నిలిపివేస్తున్నాము. కొందరిని ప్రాసిక్యూట్ చేస్తున్నాము, నేరం చేశారో లేదో విచారణ చేస్తున్నాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :- షావాలస్ కంపెనీవారికి 651 టన్నులు ఇస్తున్నారు. వారి మిక్స్చర్ లో కృష్ణానదిలోని ఇసుక కూడ కలిపి పంపిస్తున్నారని complaints వచ్చినవి ; Local Officers బలపరచడం జరిగింది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :- వచ్చిన complaints ను departmental గా విచారణ చేస్తున్నారు.

శ్రీ సి. నరసింహప్పారావు (పాలకొండ) :- అధ్యక్షా, అమ్మోనియం సల్ఫేటు లారీలో బయటి డిస్ట్రిక్ట్సుకు పోతుంటే సేల్సుటాక్సు డిపార్టుమెంటు వారు పట్టుకొంటున్నారు. సేల్సుటాక్సు వసూలుచేసి విడిచిపెడుతున్నారు. ఆ సరుకును అగ్రికల్చరల్ వారు తీసుకొని మళ్ళీ రైతులకు అమ్మించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- సేల్సుటాక్సువారు తమ బాధ్యత నిర్వహిస్తున్నారు. అట్లా జరుగుతోందని తెలుపుతున్నారు కాబట్టి ఏ జిల్లాకు ఇచ్చిన ఎరువుల కోటా ఆ జిల్లాలోనే పంపిణీ కావటానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ బి. రామిరెడ్డి :- ఈ మిక్స్చర్సు పంపిణీకి ఒకే channel లేనందున బ్లాక్ మార్కెట్ చేయుటకు వీలున్నది. అందువల్ల ఒక channel ద్వారా పంపిణీ చేయించుటకు ప్రయత్నిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఇప్పుడు కో-ఆపరేటివ్ సొసయిటీస్ ద్వారా చేస్తున్నారు కొన్ని ఇబ్బందులు ఉన్నవి. ఈ సొసయిటీసుకు తోడు ఇప్పుడు ఏర్పడిన సమితుల సహకారము కూడ పొందుపరిస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాము.

శ్రీ పి. బాపయ్య (తిరువూరు) :- మిక్స్చర్సు తయారి ప్రైవేటు కంపెనీస్‌కు ఇచ్చేబదులు ప్రభుత్వమే కొన్ని సెంటర్సులో చేసి పంపిణిచేస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :- ఆ విషయం ప్రభుత్వం ఆలోచిస్తోంది. కొందరు కూలివారినిపెట్టి ఇవీ అవీ కలిపి మిక్స్చర్స్ అని అమ్మడం జరుగుతోంది. అందువల్ల ఈ సంవత్సరం మిక్స్చర్సు కొరకు యిచ్చిన అమ్మోనియం సల్ఫేట్ చాల తగ్గించాము. వచ్చే సంవత్సరము యింకా తగ్గించి ఒక్కొక్క జిల్లాకు అక్కడి కోఆపరేటివ్ సొసైటీసు మిక్స్చర్సు తయారుచేసి అమ్మే అవకాశాలు కలుగజేయాలని ప్రభుత్వ ఉద్దేశము.

శ్రీ సి. వి. సూర్యనారాయణ రాజు (నరసాపట్నం-జనరల్) :- మిక్స్చర్సుకు యిచ్చేటప్పుడు వారికి maximum నిర్ణయించడానికి ప్రయత్నిస్తారా ?

